18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
## ఎన్టీఆర్ - కృష్ణా
మంగళవారం 24 సెప్టెంబర్ 2024 | పేజీలు 8



# స్పష్టత ఉండాలి

**పారదర్శకత, నిబంధనల మేరకు ఆర్జీలను పరిష్కరించండి**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన**

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలకు నాణ్యతతో అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్ ) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సృజన, జాయింట్ కలెక్టర్ నిధి మీనా, డీఆర్వో వి.శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల

2 లో

# నులిపురుగులను నులిమేద్దాం



**25న నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం పకడ్బందీ నిర్వహణకు ఏర్పాట్లు చేయండి**

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన**

వివరాలు 2లో...

# వంద రోజుల్లోనే..

## ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు



- మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టేందుకు పూర్తి కార్యాచరణ
- సమస్యలను పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యేతో కలసి పనిచేస్తా
- మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి

వివరాలు 2లో



**ఓటింగ్ యంత్రాలను**

# కట్టుదిట్టంగా భద్రపరచాలి

**కృష్ణా జిల్లా ఎన్నికల అధికారి డీకే బాలాజీ**

వివరాలు 2లో

**ఇది ప్రజలు కోరుకున్న ప్రభుత్వం..**

# మంచి ప్రభుత్వం

**ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి వారి సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తాం**

**రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఇది ప్రజలు కోరుకున్న మంచి ప్రభుత్వమని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి వారి సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం మధ్యాహ్నం మంత్రి మచిలీపట్నం మండలంలోని పొలాటితిప్ప, పల్లెతుమ్మలపాలెం, కోన గ్రామాలలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు మంత్రి వివరించి వారికున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన గ్రామాలలోని పలు సీసీ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన సభల్లో మంత్రి మిగతా 2లో...





**దసరా మహోత్సవాలలో భక్తులకు**

# ఎటువంటి లోపం లేకుండా చూసుకోండి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం సాయంత్రం దసరా మహోత్సవాలకు చేయవలసిన ఏర్పాట్లకు, పద్మావతి ఘాట్, కృష్ణవేణి ఘాట్, సీతమ్మ పాదాలు, పున్నమి ఘాట్, భవాని ఘాట్, గిరి ప్రదక్షిణ

2

# విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలి





**కోడూరు, మేజర్ న్యూస్ :** విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని నియోజకవర్గ యువ నాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. సోమవారం కోడూరులోని శ్రీ చామర్తి ప్రకాశ రాయ జిల్లా పరిషత్ హైస్కూల్ - స్వతంత్రపురంలో మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు, ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీలను ముఖ్యఅతిథిగా విచ్చేసిన వెంకట్రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో శారీరక దారుఢ్యం మానసిక వ్యక్తిత్వ వికాసం పొందేందుకు ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. తమకు నచ్చిన క్రీడలో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని, తద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రతి ఏటా విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ దివిసీమకు, జిల్లాకు చక్కని క్రీడాకారులను అందిస్తున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఇటీవల కృష్ణానది వరదల సమయంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మార్గదర్శకాలు అనుసరిస్తూ కూటమి నాయకులు, అధికార యంత్రాంగం, కరకట్ట వెంబడి గ్రామాల ప్రజలందరితో కలిసి సమిష్టిగా శ్రమించి కరకట్టలను ఎప్పటికప్పుడు గండ్లు పూడ్చుకుంటూ పెను విపత్తులా వచ్చిన వరద ముప్పును ఎదుర్కొన్న నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ ను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి, జడ్పిటిసి యాదవరెడ్డి సత్యనారాయణ, కొండవీటి వీర వెంకటనారాయణ, మాజీ జడ్పిటిసి, టీడీపీ మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రే గంగయ్య, ఎంఈఓలు టీవీఎం రాందాస్, వి.శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు ఆల వెంకటరమణ, జనసేన పార్టీ మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర కార్యదర్శి లంకె యుగంధర్, జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, జనసేన పార్టీ కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, సాలెంపాలెం ఎంపీటీసీ లంకె భాస్కరరావు, కూటమి నాయకులు గోగినేని సోమశేఖర్, కొల్లి వెంకటేశ్వరరావు, పూతబోయిన కరుణకుమార్, పూతబోయిన సీతారత్న సాయిబాబు, జరుగు ఆదినారాయణ, కాగిత రామారావు, కొల్లి వెంకటేశ్వరరావు, జరుగు పోతురాజు, కోట సురేంద్ర, కోట సుబ్బారావు, పూషడపు భాను, జరుగు లక్ష్మణ, చందు రామారావు, బాదర్ల లోలాక్షు నాయుడు పాల్గొన్నారు.




# పుత్తా దుర్గాకు డాక్టరేట్ ప్రధానం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** పుత్తా దుర్గ చేసిన పరిశోధనలను గుర్తించి విట్ విశ్వవిద్యాలయం అమరావతి ఆంధ్ర ప్రదేశ్ వారు డాక్టరేట్ ను ప్రధానం చేశారు పుత్త దుర్గా వీటి విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం విభాగం ఆచార్యులు డాక్టర్ దీప్తి గుడవర్తి వారి పర్యవేక్షణలో ఏ మల్టీ మోడల్ లర్నింగ్ అప్రూవ్స్ ఫర్ ది క్లాసిఫికేషన్ ఆఫ్ డి సెంటిమెంట్స్ ఇన్ టెక్స్ట్ డేటా యూజింగ్ అను అంశంపై అనేక పరిశోధనలను చేశారు తన పరిశోధనా కాలంలో 8 జాతీయ పరిశోధనా పత్రాలను మూడు బుక్ చాప్టర్స్ ను, నాలుగు పరిశోధనా పత్రాలను అంతర్జాతీయ స్థాయి జర్నల్స్ లో ప్రచురించారు అలాగే 2 మేధోసంపత్తి హక్కులను పొందారు ప్రస్తుతం దుర్గ ఆగిరిపల్లి సమీపంలో ఉన్న ఎన్ అర్ ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈసీఈ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ కళాశాల చైర్మన్ డాక్టర్ ఆర్ వెంకట్రావు ప్రిన్సిపల్ డాక్టర్ సి నాగ భాస్కర్ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ జి సాంబశివరావు అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి రోశయ్య కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగా ధిపతిరాలు డాక్టర్ సునీత, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు డాక్టర్ పుత్తా దుర్గాను అభినందించారు.



# విలేఖరి ఈశ్వర్‌ను పరామర్శించిన ఎంపీపీ కూనసాని

**కృత్తివెన్ను సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ :** ఇటీవల మచిలీపట్నం నుంచి మునిపెడ గ్రామం వస్తూ మార్గమధ్యలో రోడ్డు ప్రమాదంలో లోచర్ల పరమేశ్వరరావు మరణించిన సంగతి పాఠకులకు విధితమే. సోమవారం ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, సీతనపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు కూనసాని శ్రీనివాసరావు మరణించిన లోచర్ల పరమేశ్వరరావు మేనమామ అయిన విలేకరి కడపల నాగ ఈశ్వర్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం బిజెపి నాయకుడు దాసరి వెంకట శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్ట్ పులగం కేశవులు, ఎస్ రామకృష్ణ తదితరులు ఈశ్వర్ ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సఫాయి కార్మికుల ఆరోగ్య రక్షణే తమ ప్రభుత్వ ధ్యేయం




**పామర్రు సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ :** స్వచ్ఛతాహి సేవా -2024 కార్యక్రమాల్లో భాగంగా సోమవారము పామర్రు నియోజకవర్గంలోని పంచాయతీ సఫాయి కార్మికులకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య సేవలు నిర్వహించారు. పామర్రు లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాల కోసం సఫాయి కార్మికులు ఎంతో కృషి చేస్తున్నారని వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు. వైద్యో నారాయణ హరి అన్నట్లుగా వైద్యులతో పాటు గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించే కార్మికులను కూడా ఆరోగ్యపరంగా ఉంచడమే తమ ప్రభుత్వ లక్ష్యంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. సఫాయీ కార్మికుల ఆరోగ్య రక్షణతో పాటు వారికి ఇన్సూరెన్స్ సదుపాయాలు కూడా ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ఒక్కొక్క పారిశుద్ధ్య కార్మికునికి 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సదుపాయన్ని ఏర్పాటు చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పామర్రు లోని కమ్యూనిటీ హెల్ప్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలు విభాగాలకు చెందిన వైద్యనిపుణులు పాల్గొని పరీక్షలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టిపాటి లక్ష్మీ దాస్, కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, వల్లూరుపల్లి గణేష్, ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నీలిమ, డాక్టర్ ఏ నాగేశ్వరరావు, డాక్టర్ దీప్తి రెడ్డి, డాక్టర్ సుధారాణి, డాక్టర్ అనురాధ, డాక్టర్ నవీన్, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ నందిత తదితరులతోపాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు చెందిన పారిశుద్ధ్య కార్మికులు ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్లను, జేసీబీ సీజ్

**జగ్గయ్యపేట,సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** మండలం, వేదాద్రి గ్రామంలో గల ఇసుక ర్యాంపు నుండి అనుమతులు లేకుండా అక్రమ ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు చిల్లకల్లు యస్ఐ సూర్య శ్రీనివాస్ వారి బృందంతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడులలో మధార్ సాహెబ్ కి చెందిన జేసిబి,షేక్ మాకోజీకి చెందిన ఏపి 05టియల్2339 దీనిని నడుపుతున్న డ్రైవర్ జి.నాగేశ్వరరావు, షేక్ జాన్‌కి చెందిన ఏపి05టియం 4447 గల భారీ టిప్పర్లను చిల్లకల్లు యస్ఐ సూర్య శ్రీనివాస్ అదుపులో తీసుకొన్నారు. వెంటనే వారి పై వాల్టా చట్టం క్రింద కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసి, సంబంధిత వ్యక్తులను అరెస్టు చేసారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని యస్ఐ సూర్య శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్, ఎం, ఎఫ్ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లపై ప్రత్యేక ఆఫర్లు

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎంపిక చేసిన తమ ఫ్లాగ్‌షిప్ గెలాక్సీ ఎస్, ఎం, ఎఫ్ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లపై ఎన్నడూ చూడని ధరలను సామ్‌సంగ్ ప్రకటించింది. ప్రత్యేక ధర కస్టమర్‌లు గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లను విడుదల చేసినప్పటి నుండి అందుబాటులో ఉన్న అత్యుత్తమ ధరలకు సొంతం చేసుకోవడానికి అనుమతిస్తుంది. గెలాక్సీ ఎస్ 23 ఎఫ్ఈ, గెలాక్సీ ఎస్ 23 గెలాక్సీ ఎస్ 23 ఎఫ్ఈ అసలు ధర రూ. 54999 కాగా కేవలం రూ. 27999 వద్ద అందుబాటులో ఉంటుంది. అదే విధంగా, గెలాక్సీ ఎస్ 23 అసలు ధర రూ. 74999 నుండి ఇప్పుడు కేవలం రూ. 37999కు అందుబాటులోకి వచ్చింది.

# అనుమతులు లేకుండా బాణసంచా తయారు చేయకూడదు




**కృత్తివెన్ను సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ :** అనుమతులు లేకుండా బాణసంచా తయారీ కేంద్రాలను నిర్వహించడం నేరమని పెడన సీఐ కే నాగేంద్రప్రసాద్ తెలిపారు. సోమవారం మండలంలోని చిన్న గొల్లపాలెం గ్రామంలో బాణసంచా తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. బాణసంచా తయారీదారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అనుమతులు లేకుండా బాణసంచా తయారు చేసిన అమ్మిన నేరమేనని అన్నారు. అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా బాణసంచా తయారు చేయాలన్న అమ్మకాలు చేపట్టాలన్న తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట కృత్తివెన్ను ఎస్ఐ ఏ పైడి బాబు సిబ్బంది పాల్గొన్నారు.

# మోపిదేవి దేవస్థానానికి డిప్యూటీ కమిషనర్‌గా దాసరి శ్రీరామ వరప్రసాద రావు



**కోడూరు, మేజర్ న్యూస్ :** మోపిదేవి గ్రామంలో వేంచేస్తున్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం నకు నూతన డిప్యూటీ కమిషనర్ గా దాసరి శ్రీరామ వరప్రసాద రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా, పెదకాకాని, శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో డిప్యూటీ కమిషనర్ గా పనిచేస్తూ దాసరి శ్రీరామ వరప్రసాద రావు మోపిదేవి దేవస్థానానికి బదిలీపై వచ్చారు.



## మురుగునీరు తొలగించండి

### మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక తొర్రగొంటపాలెం అర్బన్ హెల్త్ క్లినిక్ సెంటర్ దగ్గర అకాల వర్షాల వలన గుంటగా ఉన్న ప్రాంతం మొత్తం మురుగునీరుతో నిండిపోయి అది ఎటు వెళ్లక రోడ్డు కూడా కోతకు గురైందని అక్కడ ప్రజల ద్వారా మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలుసుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించి, తదుపరి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆదేశించారు ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు శ్రీరాం చినబాబు,సీనియర్ నాయకులు మైనేని రాధ,కౌన్సిలర్లు పేరం సైదేశ్వర రావు, నకిరీకంటి వెంకట్, సంగెపు బుజ్జి, మున్సిపల్ డీఈ శివ కోటేశ్వర రావు,శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపంపై దాడిని ఖండిస్తూ కలక్టర్‌కి వినతి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** హిందూ ఐక్యవేదిక కృష్ణాజిల్లా మచిలీపట్నం వారి అనుబంధ సంఘాల నాయకులు 15వ తేదీ పెడన గ్రామంలో జరిగిన వినాయక మండపంపై దాడిని ఖండిస్తూ, దాడికి పాల్పడిన నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కువినతిపత్రం అందించారు. మచిలీపట్నం చుట్టుపక్కల సముద్ర తీర ప్రాంతంపై ఎన్ఐఏ అధికారులు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని దాడి చేసినటువంటి ఆరిఫ్, చోటాలను వెంటనే అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని మరల ఇటువంటి పరిణామాలు జరగకుండా ప్రభుత్వం యుద్ధ ప్రతిపాదక మీద చర్యలు తీసుకోవాలని హిందూ ఐక్యవేదిక డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వర్రె రాజశేఖర్ బూరగడ్డ సుజయ్ కుమార్ పంతం వెంకట గజేంద్ర రావు వేములపల్లి.వెంకటరమణతోటరంగనాథ్ మాగంటి అనిల్ శ్రీరామ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు ఉచిత హెల్త్ క్యాంపు




**నందిగామ, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** పట్టణంలో వీధులను శుభ్రం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్న మున్సిపల్ కార్మికులు అనారోగ్యాన బడితే సమాజానికి ఇబ్బందికర పరిణామాలు వస్తాయి అన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆరోగ్య కార్యక్రమం కింద మున్సిపల్ సఫాయి కార్మికులను మెడికల్ చెక్ అప్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. వారికి కావాల్సినటువంటి సౌకర్యాలను కలుగజేస్తూ వారి ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది. దానిలో భాగంగా సోమవారం నందిగామ మున్సిపల్ కమిషనర్ చౌరవ తో నందిగామ మున్సిపల్ ఆఫీసులో ఏడుగురు ప్రభుత్వ వైద్యుల పరిశీలనలో నందిగామ లోని సుమారు 150 మంది మున్సిపల్ కార్మికులు మెడికల్ చెకప్‌లు చేయించుకొని వారికి కావలసిన మందులు తీసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతిని కేదార్నాథ్ శర్మ తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయస్థాయిలో స్వచ్ఛభారత్ కింద ఇళ్ళకి చెత్త బుట్టలు మున్సిపల్ కార్మికులకు గ్లౌజులు డ్రస్సులు సమకూరుస్తూ మున్సిపల్ కార్మికులను సంరక్షిస్తుందని చెత్త ద్వారా సంపద సృష్టిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముఖపాటి నరసింహారావు, ప్రభుత్వ ఒప్పంద పొరుగు సేవల రాష్ట్ర అధ్యక్షుడు కురగంటి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల నుండి అందే అర్జీలను అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి జి శ్రీదేవి, మచిలీపట్నం ఆర్డిఓ యం. వాణిలతో కలిసి మీకోసం- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఇటీవల కాలంలో భారీ వర్షాలు వరదల కారణంగా మీకోసం నిర్వహించకపోవడంతో ఒకసారిగా పెద్ద సంఖ్యలో అనగా మొత్తం 160 అర్జీలు అందాయి.వాటిలో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి:స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కృష్ణా జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు ఈ ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షులు సలీం బేగ్, జిల్లా కార్యదర్శి ఎస్ సమరం జిల్లా కలెక్టర్కు అర్జీ అందజేశారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న వసతి దీవెన, విద్యార్థి దీవెన 3 వేల కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ వసతి గృహాల్లో మెస్చార్జీలు పెంచాలని, పీజీ విద్యార్థులకు 77 జీవోను రద్దుచేసి ఫీజు రీయింబర్స్మెంట్ కల్పించాలని డిగ్రీ మేజర్ మైనర్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేట్ పరం కాకుండా కాపాడేందుకు జీవో నంబరు 107, 108 లను రద్దు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని విద్యార్థినులకు రక్షణ కల్పించాలని అందులో వారు పేర్కొన్నారు. అలాగే ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల కారణంగా ముంపు ప్రాంతాల్లో నష్టపోయిన విద్యార్థులకు ఫీజులు రద్దు చేయాలని, ఉచితంగా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని అందులో కోరారు. ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామానికి చెందిన గోపరాజు అచ్యుతానంద మాట్లాడుతూ ఏలూరు కాల్వ కింద సాగుకాబడి మాగాణి పల్లం భూమి తనకు 6.42 ఎకరాలు కలదని, ఆ భూమికి పట్టాదారు పాస్ పుస్తకము, టైటిల్ డీడ్ ప్రభుత్వం మంజూరు చేసిందని, అయితే అడంగల్‌లో తన పేరు తప్పుగా నమోదు చేసి ఉన్నారని, పేరు మార్చాలని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నానని, తన పేరును సరి చేయక, డిజిటల్ సంతకం చేయక ఇబ్బందికి గురి చేస్తున్నారని అడంగల్ ప్రతి ఇప్పించాలని కోరుతూ అర్జీ అందజేశారు.గూడూరు మండలం కంచ కోడూరు గ్రామ వాస్తవ్యులు కోళ్ల ఏ కె పి గోపాలకృష్ణమూర్తి తనతో పాటు మరో ముగ్గురికి గత సంవత్సరం సంభవించిన మిచౌంగ్ తుఫాను సందర్భంగా సార్వా వరి పంట నష్టం ఇన్పుట్ సబ్సిడీ మంజూరైనప్పటికీ ఇంతవరకు చెల్లించలేదని ఇకనైనా తనకు రావాల్సిన నష్ట పరిహారం అందించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.పామర్రు మండలం జమీగొల్లేపల్లి గ్రామవాసి పెద్దు సుధాకర్ రావు మాట్లాడుతూ జీవిస్తున్నానని, తనకు 063903000530 నంబర్తో తెల్ల రేషన్ కార్డు ఉన్నదని, రేషన్ బియ్యం ఇస్తూ మధ్యలో మానివేశారని, అర్హత ఉన్న రేషన్ బియ్యం ఇవ్వడం లేదని ఇకనైనా ప్రభుత్వం రేషన్ బియ్యం అందించేలా చూడాలని కోరుతూ విజ్ఞాపన అందజేశారు.బాపులపాడు మండలం, కనుమోలు గ్రామ కాపురస్తులు బోడిచర్ల నరసింహారావు మాట్లాడుతూ మండల కేంద్రమైన నందివాడలో ఆర్ఎస్ నంబర్ 550-2బి లో 1.30 ఎకరాలు సొంత భూమి ఉందని, తన కుమారులు కుమార్తెల పేరు మీద మార్చుటకు సబ్ రిజిస్టర్ కార్యాలయం, గుడివాడకు వెళ్ళగా ఆ భూమి దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందినదిగా చూపుతున్నదని వారి నుండి నిరభ్యంతర ధృవీకరణ పత్రం తెచ్చుకోవాలని తెలిపి ఉన్నారని, ఆ పత్రం ఇప్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. బంటుమిల్లి మండలం ములపర్రు గ్రామానికి చెందిన పాలపర్తి రాజబాబు మూడు చక్రాల సైకిల్ పై కలెక్టరేట్కు రాగా జిల్లా కలెక్టర్ స్వయంగా సమావేశ మందిరం నుండి బయటికి వచ్చి అతనితో మాట్లాడి ఎంతో ఓపిగ్గా అతని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ తాను షెడ్యూల్ కులాలకు చెందిన వాడని నడవలేనని, ఏ పని చేయలేనని, పొలముగాని నివసించుటకు ఇల్లు గాని ఏమీ లేదని తన సోదరుని దగ్గర తలదాచుకుంటున్నానని, తనకు మూడు చక్రాల సైకిల్ ఉందని చేత్తో తిప్పుకుంటూ నడపలేకపోతున్నానని తనకు మోటారు సైకిలు ఇప్పించి ఆదుకోవాలని వేడుకుంటూ కలెక్టర్కు అర్జీ అందజేశారు. దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ దివ్యాంగుల శాఖ పర్యవేక్షకులు ప్రశాంతిని వివరాలు కోరగా ప్రస్తుతం మోటార్ సైకిల్ మంజూరు కోసం మార్గదర్శకాలు అందాల్సి ఉందని కలెక్టర్కు తెలిపారు. అతని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. తొలుత జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రతిరోజు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మీకోసం అర్జీల జాబితా వస్తోందని వాటిని సకాలంలో సరైన విధానంలో పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 3,578 అర్జీలు అందాయని వాటిలో 502 అర్జీలు ఇంకా పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గడువు దాటిన అర్జీలు రెవెన్యూ శాఖలో 7, పోలీస్ శాఖలో 6 పెండింగ్ ఉన్నాయని వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు. జిల్లాలో 22 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్నాయని వాటికి సంబంధించి వెంటనే వకాలత్ దాఖలు చేయాలన్నారు. అనవసరంగా కలెక్టర్ను బాధ్యులుగా చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇకపై ప్రతి వారము మీకోసం అర్జీలు, కోర్టు కేసుల పరిష్కారం పై సమీక్ష చేస్తామని తాను కోర్టుకు హాజరయ్యే పరిస్థితి తీసుకురావద్దని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఓ గణేష్, డిఎంహెచ్వో డాక్టర్ గీతాబాయి, ఏపీఎంఐపి పిడి విజయలక్ష్మి, జిల్లా ఉద్యాన అధికారి జే. జ్యోతి, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రావణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, సర్వే భూరికార్డుల ఏడి మనీషా త్రిపాఠి, ఐసిడిఎస్ పిడి సువర్ణ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టాం




**నందిగామ, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోనే ఎంతో అభివృద్ధి చేసి చూపించిందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. సోమవారం ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ఉస్తేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలను ప్రజలకు ఆమె వివరించారు. గ్రామస్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, 'వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారు. రూ.12లక్షల కోట్ల అప్పులే మిగిల్చారన్నారు. ప్రస్తుతం వాటికి ఏటాకు రూ.20వేల కోట్ల వరకూ వడ్డీ చెల్లించాల్సి ఉంది. ఆర్థికవ్యవస్థ ఛిన్నాభిన్నమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే విపత్తులు తోడయ్యాయని, అవాంతరాలను అధిగమిస్తూ.. అభివృద్ధి దిశగా అడుగులేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి కొంతమేర ఊరట లభిస్తోంది. ధాన్యం కొనుగోలు బిల్లు రూ.1600కోట్లు పెండింగ్ ఉండగా.. ఇటీవల వాటిని విడుదల చేశామన్నారు. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేశామన్నారు.

గ్రామాల అభివృద్ధి కోసం పంచాయతీలకు రూ.2500 కోట్లు నిధులు మంజూరు చేశాం. ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేపట్టి.. సాగునీరు అందించామని తెలిపారు. 'వైసీపీ పాలనలో డ్వాక్రా సంఘాల పేరిట రూ.కోట్లు కొల్లగొట్టారు. ఇంటింటికీ తాగునీటి సరఫరాకు చర్యలు చేపడతాం. దీపావళికి ఉచిత గ్యాస్ సిలెండర్లు అందజేస్తాం. గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఎమ్మెల్యే సౌమ్య భరోసా ఇచ్చారు. అనంతరం సీఎం సహాయనిది నుంచి మంజూరు కాబడిన వెలది కొత్తపాలెం గ్రామానికి చెందిన గోకర్ల శ్రీనివాసరావు రెండు లక్షల 50 వేల రూపాయలు, కొడవటికల్లు గ్రామానికి చెందిన కొట్టూరు హేమంత్ లకు లక్ష రూపాయల చెక్కులను ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ సీఎం దీక్షకు మద్దతుగా జనసేన ప్రత్యేక పూజలు





**హిందువులందరూ ఏకం కావాలి**

**హిందూ మతం మీద దాడులు ఎక్కువగా జరగటం దురదృష్టకరం**

**జనసేన రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ తూర్పు, పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు**

**కల్తీ చేసిన ప్రతి ఒక్కరూ కచ్చితంగా శిక్షించబడతారు**

**గత మాజీ సీఎం జగన్ పూర్తి బాధ్యత వహించాలి**

**డిప్యూటీ సీఎంకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా జనసేన పూజలు**

**జనసేన రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** తిరుమలలో జరిగిన నెయ్యి కల్తీ వ్యవహారినికి ప్రాయచిత్తంగా జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 11 రోజుల పాటు ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన సందర్భంగా జనసేన పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ తూర్పు, పార్లమెంట్ సమన్వయ కర్త అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో సోమవారం బందర్ రోడ్, లబ్బీపేటలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కి మద్దతుగా విజయవాడ లబ్బీపేట లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇలాంటి టైంలో హిందువులందరూ ఏకం కావాలని.. కేవలం హిందూ మతమే అని కాకుండా ఏ మతానికైనా ఇలాంటి పరిణామాలు ఎదురైతే భారతీయులందరూ ఒకటిగా నిలబడాలని ఆశా భావం వ్యక్తం చేశారు. అన్ని మతాలు కంటే కూడా హిందూ మతం మీద దాడులు ఎక్కువ జరగటం దురదృష్టకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ మతానికి అన్యాయం జరిగినా కానీ మొట్టమొదటిగా స్పందించే నాయకుడు పవన్ కళ్యాణ్ అని అలాంటి వ్యక్తి మీద వైసీపీ విష ప్రచారం చేస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో హిందువుల పైన ఎన్నడు లేని విధంగా దాడులు జరిగాయని హిందువులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల లడ్డును అపవిత్రం చేసిన ప్రతి ఒక్కరిని శిక్షించాలని ఉమ్మడి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో మహా ప్రసాదంగా ఇచ్చే లడ్డునీ కల్తీ చేశారో వాళ్లు కచ్చితంగా శిక్షించబడతారని హెచ్చరించారు. అలాగే కల్తీ లడ్డు తయారీకి ఎవరైతే సహకరించారు వాళ్ళందరికీ కచ్చితంగా శిక్ష పడుతుంది అని గత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా దీనికి పూర్తిగా బాధ్యత వహించాలన్నారు. సనాతన ధర్మాన్ని పాటించే ప్రపంచవ్యాప్త హిందువులందరూ కూడా తిరుమల తిరుపతి లడ్డును మహా ప్రసాదంగా భావించి పక్కన వాళ్లకు కూడా పంచి పెడతారు అలాంటి లడ్డు ని కల్తీ చేయడం చాలా ఘోరమని అన్నారు. అలాంటి మహా ప్రసాదంలో వాడే నెయ్యిని కేవలం 360 రూపాయలకే వస్తుందని చెప్పేసి కోట్లు కోట్లు దోచుకున్నారని అలాగే శ్రీవారి దర్శనానికి టికెట్లు కూడా ఇష్టానుసారంగా అమ్ముకుని కోట్లు కోట్లు దోచుకున్నారని దీని మీద కూడా విచారణ జరిపి అవినీతికి పాల్పడ్డారో వారికి కఠినంగా శిక్షించాలని అన్నారు. కేవలం 360 రూపాయలకే నెయ్యి వస్తుందని గత ప్రభుత్వం జంతువుల అవశేషాల నుంచి తీసిన నెయ్యిని వాడటం చాలా దుర్మార్గమైన చర్యగా జనసేన పార్టీ నుండి ఖండిస్తున్నామని అన్నారు. దీని నిమిత్తం మా నాయకులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జనసేన నాయకులు కూడా ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం లో టీటీడీ చైర్మన్‌గా ఉన్న వైవి సుబ్బారెడ్డిని, ఈఓ ధర్మ రెడ్డిని కఠినంగా శిక్షించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు కామాల్ల సోమనాదం, విజయవాడ నగర వివిధ డివిజన్ల అధ్యక్షులు జిడగం శ్రీనివాస్, బొల్లేపల్లి కోటేశ్వరరావు, చందు శివరామకృష్ణ, వటాల హరి ప్రసాద్, యడ్లపల్లి శివ నాగరాజు, గుద్దటి జయకుమార్, ఆలుబిల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించాలి



జగ్గయ్యపేట,సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ : మండలంలో చిల్లకల్లు గ్రామం ఉన్న మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఉన్న డిప్యూటీ తహసీల్దార్ నాగరాజు కి పేద ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించాలని సిపిఐ నియోజకవర్గ,పట్టణ సమితులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రాంతంలో అనుమంచిపల్లి ఇసుక స్టాక్ పాయింట్ ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రభుత్వం మాత్రం ఉచిత ఇసుక అని అంటుంది కాని స్టాక్ పాయింట్ నుండి ట్రాక్టర్ కి సుమారు 1500 రూ. ఖర్చు కాగా స్థానిక నియోజకవర్గంలోని పట్టణ,గ్రామాలలోకి ఇసుక స్టాక్ పాయింట్ నుండి ట్రాక్టర్ ద్వారా తరలించడానికి సుమారు 3500 రూ. నుండి 4000 రూ. నగదు పేద వర్గాల ప్రజలు ఖర్చు చేయాల్సి వస్తుంది. వరదల కారణంగా నిర్మాణాలు చేసేవారు ఇసుక కొనలేకపోతున్నారు. భవన నిర్మాణ రంగం కార్మికులు పనులు లేక రోడ్డు పాలౌతున్నారు. వరదల కారణంగా ఇబ్బందులలో ఉన్న పేద ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా అనుమంచిపల్లి ప్రభుత్వ ఇసుక స్టాక్ పాయింట్ నుండి ఉచితంగా ఇసుకను అందించాలని ప్రభుత్వాని కోరుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు మెటికల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతు తెలియజేసిన జనసైనికులు



**నందిగామ, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి మహా నైవేద్యం లడ్డు తయారీలో గత వైకాపా పాలనలో ఆవునెయ్యికి బదులు జంతువుల కొవ్వు నుండి తీసిన నూనెలు కలిపి తయారీ గావించి స్వామి వారి ప్రసాదంగా కోట్ల మంది హిందువులను సరఫరా చేసిన వైకాపా రాక్షస చర్యను ఎండగడుతూ జనసేన పార్టీ అధినేత రాష్ట్ర డిప్యూటీ సిఎం కొణిదెల పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో పల్లగిరి గట్టు మీద వేంచేసియున్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి స్వామి దేవాలయమునందు స్వామి వారికి దేవాలయ అర్చకులతో సంప్రోక్షణ ప్రాయశ్చిత్త పూజలను ప్రత్యేకంగా నిర్వహించి జరిగిన మహా అపచారమును మన్నించవలసిందిగా ప్రార్థించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దైవాన్ని అపవిత్రం పాలుజేస్తూ,కోట్ల మంది సనాతన ధర్మ భక్తుల, ప్రజల మనోభావాలతో, విశ్వాసాలతో నాటి వైకాపా ప్రభుత్వం చెలగాటం ఆడిందని దీని వెనుక పని చేసిన ప్రతి ఒక్కరినీ ఏమాత్రం అలసత్వం చేయకుండా శిక్షించాలి అని పార్టీ నాయకుడు పూజారి రాజేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ 20 వ వార్డు కౌన్సిలర్ తాటి వెంకట కృష్ణ, సూరా సత్యనారాయణ, తెప్పలి కోటేశ్వర రావు, కొమ్మవరపు స్వామి, షేక్ రఫీ,కుటుంబరావు, సింగంసెట్టి శ్రీనివాస్,వెంకట తులసి,నరేంద్ర కుమార్, కూసునూరి నరసింహా, పోలిశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు టీ షర్టులు

**వత్సవాయి, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉదయం మండల స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఆరుద్ర యూత్ ఆధ్వర్యంలో నియోజకవర్గం బీసీ సెల్ కార్యదర్శి ఆరుద్ర నాగేశ్వరరావు చేతుల మీదగా టీ షర్టు పంపిణీ చేయడం జరిగింది. సుమారు పదివేల రూపాయలు ఖర్చుతో 25 మంది విద్యార్థులకు టీ షర్టులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఆటలలో విజయం సాధించే విధంగా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు టీ షర్ట్ లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ఎన్నో చేసుకుంటూ పోవాల ని ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకోవాలనే సంకల్పం నాది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పారామౌంట్ ఇండస్ట్రీస్ అధినేత వెనిగళ్ళ సురేష్



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 23, మేజర్ న్యూస్ :** పారామౌంట్ ఇండస్ట్రీస్ అధినేత వెనిగళ్ళ సురేష్ మానవత్వం చాటుకున్నారు. వరదల కారణంగా పట్టణంలోని ఆర్టీసీ కాలనీకి చెందిన కొత్త భవదీప్ (12) కాలు పోగొట్టుకొని విజయవాడ అంకుర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడని ఆదివారం సామాజిక మాధ్యమాలలో జోరుగా ప్రచారం జరగడంతో మానవత్వంతో స్పందించి కొత్త నాగరాజు కుమారుడి ఆరోగ్య ఖర్చులు నిమిత్తం. రూ. 1,00,000/-(ఒక లక్ష రూపాయలు ) అందించనున్నట్లు ఆయన తెలిపారు. పారామౌంట్ ఇండస్ట్రీస్ అధినేత వెనిగళ్ళ సురేష్ కు కొత్త నాగరాజు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఎవరైనా దాతలు ఉంటే ముందుకు రావాలని నా కుమారుడ్ని కాపాడవాల్సిందిగా తండ్రి కొత్తా నాగరాజు దాతలను కొరుచున్నారు.

## ఉదారత చాటుకున్న యోగాసభ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రెడ్ క్రాస్ భవనం వాచ్మెన్ కుమారుని చదువు కోసం ఏపీ యోగా సభ, మచిలీపట్నం తరపున యోగ సభ్యులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం ఉదయం నగరం లోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో యోగా ఉచిత శిక్షణ అనంతరం యోగ గురువులు గురునాథ బాబు, చింతయ్య రెడ్ క్రాస్ భవనం వాచ్మెన్ గొరిపర్తి సారథికి ఇంటర్ చదువుతున్న అతని కుమారుని చదువు కోసం ఆంధ్ర ప్రదేశ్ యోగాసభ తరపున 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అందులకు వాచ్మెన్ యోగాసభ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈ ఈ భాస్కర్ రావు, డిఐపిఆర్ఓ ఎం వెంకటేశ్వర ప్రసాద్, యోగ సభ్యులు తమ్మన సూర్యనారాయణ తదితర యోగ సభ్యులు సాధకులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు



**కృత్తివెన్ను సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ :** మండలంలో అనధికారికంగా మద్యం అమ్మకం చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని కృత్తివెన్ను ఎస్ఐ ఏ పైడి బాబు హెచ్చరించారు. సోమవారం మనిపెడ గ్రామంలో మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని 10 మద్యం సీసాలు సుమారు రూ. 1300 విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు వివరించారు. మీ గ్రామంలో ఎవరైనా అనధికారికంగా మద్యం అమ్మకాలు చేపడితే సమాచారం ఇవ్వాలని ఎస్సై సూచించారు ఈ దాడిలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభ్యంతరాల నమోదు స్వీకరణ పరిశీలన

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కండ్రిక, శాంతినగర్, అయోధ్య నగర్, రాజీవ్ నగర్ తదితర ప్రాంతాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆదివారం నుండి సచివాలయాల్లో స్వీకరిస్తున్న అభ్యంతరాల నమోదుపై విజయవాడ నగర పలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర క్షేత్రస్థాయిలో పరిశీలించారు వరద ప్రభావితమైన ప్రాంతాలలో గల సచివాలయాన్ని సందర్శించి, సచివాలయంలో సిబ్బంది అభ్యంతరాల నమోదు చేస్తున్న పనితీరును పరిశీలించారు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తానే స్వయంగా నమోదును ఎలా స్వీకరించాలో రాసి చూపించారు. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలైన 32 వార్డులలో ఉన్న అన్ని సచివాలయాల్లో కూడా ఇప్పటివరకు వచ్చిన నష్టగణన లబ్ధిదారుల జాబితాను ప్రదర్శించిన తర్వాత వాటిపై అభ్యంతరాల నమోదులను స్వీకరిస్తున్నారని అలా ప్రజల దగ్గర నుండి వస్తున్న నమోదులను ఆదివారం నుండి స్వీకరిస్తున్నారని, విజయవాడ నగర పాలక



సంస్థ వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్పెషల్ ఆఫీసర్, డిస్ట్రిక్ నుండి వచ్చిన డిస్ట్రిక్ట్ ఆఫీసర్ వీరి సమక్షంలో ప్రజల వినతులను స్వీకరిస్తున్నారని తెలిపారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతోపాటు అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్ పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామంతో స్వచ్ఛతహి సేవ






**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం సిండికేట్ కాలనీ, పినిమినేని పాలీ క్లినిక్ రోడ్, కలరా హాస్పిటల్ షేక్ రాజా రోడ్ తదితర ప్రాంతాల్లో స్వచ్ఛత, ప్లాస్టిక్ రహిత సమాజం, పబ్లిక్ టాయిలెట్లు పరిశుభ్రపరుస్తం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సిండికేట్ కాలనీలోని ఆర్కే పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు ప్లాస్టిక్ రహిత సమాజంపై అవగాహన కల్పించడమే కాకుండా ఒక ర్యాలీ నిర్వహించి వాళ్ల ద్వారా ప్రజలకు, సమాజానికి అవగాహన కల్పించారు. 46, 47, 48 వ డివిజన్లో కలరా హాస్పిటల్ లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో పారిశుధ్య కార్మికులకు విజయవాడ నగరపాలక సంస్థ సఫాయి మిత్ర సురక్షశిబిర్ నిర్వహించారు. 58, 62వ డివిషన్లో పబ్లిక్ టాయిలెట్ల క్లీన్లినెస్ డ్రైవ్ నిర్వహించి స్వచ్ఛ వారియర్స్ తో పబ్లిక్ టాయిలెట్లను పరిశుభ్రపరిచారు. పినమనేని పాలీ క్లినిక్ రోడ్లో ని సిద్ధార్థ కాలేజీలో, విద్యార్థిని విద్యార్థులకు ఆర్ఆర్ఆర్, ప్లాస్టిక్ రహిత సమాజం మీద అవగాహన కల్పించడమే కాకుండా, ప్రజలకు మానవహారం, ఆర్ఆర్ఆర్ వస్తువులనే వాడాలి, ప్లాస్టిక్ రహిత సమాజం మనకు కావాలి అనే నినాదాలు తో ర్యాలీ ద్వారా సమాజానికి అవగాహన కల్పించారు. ఈ రాలిని ఎనిమిదవ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి జండా ఊపి ప్రారంభించారు.



## కృష్ణాజిల్లా పంచాయతీ అధికారిణిగా జే.అరుణ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా పంచాయతీ అధికారిణిగా జె అరుణ నియమితులయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన జిల్లా పంచాయతీ అధికారుల బదిలీల్లో భాగంగా పోస్టింగ్ కోసం వెయిటింగ్ లో అరుణను జిల్లాకు బదిలీ చేశారు. ఇప్పటి వరకు జిల్లా పంచాయతీ అధికారిగా పని చేసిన నాగేశ్వర నాయక్ ను చిత్తూరు జిల్లాకు బదిలీ చేశారు. జిల్లా పంచాయతీ అధికారిణిగా నియమితులైన అరుణ గతంలో ఉమ్మడి కృష్ణాజిల్లా పంచాయతీ అధికారిణిగా విశేష సేవలు అందించారు.

# ప్రజల ఆదరణే తమ పాలనకు నిదర్శనం

### ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్ :** గత వంద రోజులలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ఎలా ఉన్నాయో గ్రామస్తులే చెబుతున్నారని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. సోమవారం ఆయన పామర్రు మండలంలోని ప్రాకెర్ల, యలకుర్రు గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన తనకు గ్రామస్తులు చూపుతున్న ఆదరాభిమానాలే తమ వందరోజుల పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా ప్రజల మనసుల్లో తమ ప్రభుత్వం చిరస్థాయిగా నిలిచి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లో కనీస అవసరాలు తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ లు చిత్తశుద్ధితో పనిచేస్తున్నా రని అందుకు అనుగుణంగా శాసనసభ్యులుగా ఉన్న తాము కూడా ప్రజలకు అందుబాటులో ఉండి వారి అవసరాలు తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గ్రామస్తులు కూడా పార్టీలకతీతంగా కలిసికట్టుగా ఉంటూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కోతుల బెడద ఎక్కువగా ఉందని వాటి నుండి కాపాడాలని పలురు మహిళలు ఆయనను కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ రెండు రోజుల్లో వీటిపై నిర్ణయం తీసుకుని ప్రజలకు కోతుల బారి నుండి రక్షణ కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా స్థానిక నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్లు గొంతు పులి రామకోటేశ్వరరావు, పాని మస్తాన్ లతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు మాదాసు దుర్గాప్రసాద్, నత్త వెంకటేశ్వరరావు, గొట్టిపాటి లక్ష్మీ దాస్, మండల పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, వల్లూరుపల్లి గణేష్ కుమార్ లతోపాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 9 ఫిర్యాదులు



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధమ కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 9 ఫిర్యాదులు అందినట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ వచ్చిన ప్రతి ఫిర్యాదును శఖాధిపతులు స్వయంగా ఫీల్డ్ కి వెళ్లి సమస్యను పరిష్కరిస్తున్నారని, ప్రతి ఫిర్యాదును ఆన్లైన్లో దరఖాస్తు చేస్తున్నామని, సంతృప్తికరమైన పరిష్కారం ఇచ్చిన తర్వాతే ఆ ఫిర్యాదును ఆన్లైన్లో క్లోజ్ చేస్తున్నామని తెలిపారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వ్యర్థాలు తొలగింపు, ఇంటి పన్ను, హోటల్ పై ఫిర్యాదు, అనధికారి ఆక్రమణలు, ఆస్తి పన్ను వంటి సమస్యలపై ఫిర్యాదులు అందుకని సత్వర సంతృప్తికరమైన పరిష్కారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అత్యధికంగా పన్ను సంబంధిత నాలుగు ఫిర్యాదులు అందగా, పట్టణ ప్రణాళిక కు మూడు, ఇంజినీరింగ్, ప్రజారోగ్యం సంబంధిత ఒక్క ఫిర్యాదు అందుకున్నారు. మొత్తంగా ఈ సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో 9 ఫిర్యాదులు అధికారులు స్వీకరించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 106 ఫిర్యాదులు



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో సోమవారం ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు ఆదేశాలు మేరకు డి.సి.పి లు గౌతమీ శాలి, కే.ఎం. మహేశ్వర రాజు, ఎం. కృష్ణమూర్తి నాయుడు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీ డ్రెసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితుల నుండి వివిధ సమస్య లకు సంబంధించి మొత్తం 106 ఫిర్యాదులపై బాధితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసు కోవాలని ఆదేశాలు జారి చేశారు. అందిన ఫిర్యాదులలో నగదు లావాదేవి లకు సంబంధించినవి 23, భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధి చినవి 20, భూవివాదాలకు సంబంధించినవి 06, వేధింపులకు సంబంధి చినవి 09,, వివిధ మోసాలకు సంబంధించినవి 24, దొంగతనాలకు సంబంధించినవి 02, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలకు, సంఘటనలకు సంబంధించినవి 22, మొత్తం 106, పిర్యాదులను స్వీకరిం చారు. ఈ కార్యక్రమం లో డి.సి.పి లు గౌతమీ శాలి, కే.ఎం. మహేశ్వర రాజు ఐ.పి.ఎస్, ఎం. కృష్ణమూర్తి నాయుడు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుటలో సహకారాన్ని అందించారు.

## రాష్ట్ర ప్రభుత్వంను మేలు కొల్పేందుకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎన్ డి ఎ భాగస్వామ్య పక్షం 100 రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి "సూపర్ సిక్స్ పథకాలను "అమలు పరచకుండా కాలయాపన చేస్తున్నందుకు నిరసనగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నిర్ణయం మేరకు పిసిసి చీఫ్ వైయస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారం ఈనెల 25వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని కలెక్టరేట్ ఎదుట " థాళీ బజావో,పేరిట ప్లేట్లు స్పూన్లతో పెద్ద ఎత్తున శబ్దంతో నిద్రవాస్తులో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని మేలుకొలిపేందుకు నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లు కృష్ణ తెలిపారు. జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరుచున్నాము.

# మంచి ప్రభుత్వాన్ని దీవించండి





**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర అధికారాన్ని చేజిక్కించుకున్న కూటమి ప్రభుత్వాన్ని దీవించమని కోరుతూ రాణిగారితోట 17వ డివిజన్ లో టీడీపీ నాయకులు కార్యకర్తలు కార్యక్రమం నిర్వహించినట్లు ఆ పార్టీ ఎన్టీఆర్ జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి పుట్ల రమణ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే అభివృద్ధి చేసి రాష్ట్ర పాలనను గాడిలో పెట్టిందన్నారు రాష్ట్ర అన్ని రంగాల్లో సర్వతో ముఖభివృద్ధి సాధించడానికి బాబు ప్రభుత్వం నిర్ధిష్ట ప్రణాళికతో ముందుకెళతుందన్నారు. ముఖ్యంగా సామజిక పెన్షన్‌లు పెంచి ఖచ్చితమైన సమయంలో వృద్దులకు అందించి టీడీపీ తన ప్రత్యేకతను చూపించిందన్నారు. చంద్రబాబు స్ఫూర్తితో తాము సోమవారం రాణిగారితోటలో ఇంటింటికెళ్లి ప్రభుత్వ అభివృద్ధి గురించి చెప్పి కరపత్రాలు ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకొచ్చామని రమణ చెప్పాడు ఈ ఉత్సాహంతో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. అంతేగాక ప్రభుత్వ కార్యక్రమాలను ఇష్టపడి బీజేపీ నుండి నారాయస్వామి జనసేన నుండి సత్యనారాయణలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారని రమణ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముని పోలిపల్లి, ముని కృష్ణ వేల్పుల శౌరి, 17వ డివిజన్ మహిళ నాయకురాలు మల్లెల కుమారి, టీడీపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొకర అదిబాబు, వేల్పుల గురవయ్య, షేక్ అమీనా విశ్వనాధం తదితరులు పాల్గొన్నారని రమణ చెప్పాడు.

# బుడమేరుపై చెక్ డ్యామ్‌ల నిర్మాణం చేపట్టాలి



## కృష్ణా జిల్లాలో నీటి కొరత నివారించాలి

### ఆర్.పీ.ఐ జాతీయ కార్యదర్శి

### పేరం శివ నాగేశ్వర రావు గౌడ్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** నగరంలో నివసించే ప్రజలకు బుడమేరు చాలా ఇబ్బందికరమైన సమస్యగా ఉన్నదని బుడమేరు సమస్య పై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టకపోవడం చాలా బాధాకరమని ఆర్.పీ.ఐ జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వర రావు గౌడ్ అన్నారు. సోమవారం గాంధీనగర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరం మొత్తం నీటిలో మునిగిపోయి చాలామందికి ఆస్తి నష్టం ప్రాణ నష్టం, వ్యాపారస్తులు అందరూ కూడా చాలా నష్టపోయారన్నారు. కృష్ణా జిల్లా లో నీటి కొరత నివారించటం, బుడమేరుపై చెక్ డ్యామ్‌ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ అక్టోబర్ 3న విజయవాడ ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్ష చేపడుతున్నట్లు శివ నాగేశ్వరరావు తెలిపారు. నగరానికి దశాబ్దాలుగా పాలకులు బుడమేరుకు శాశ్వత పరిస్కారం చూపించలేకపోతున్నారని తెలిపారు. మరో పక్క కృష్ణా నది నీరు వృధాగా 13 లక్షల క్యూసెక్కుల సముద్రం పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. నీటిని నిలువ చేసుకోలేకపోతె రాబోయే రోజుల్లో పెద్ద సమస్యగా నగరం మారబోతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వంద రోజుల్లో వంద వినతి పత్రాలు ఇచ్చాము, రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించకపోగా గత పాలకుల నిర్లక్ష్యం అంటూ కాలం వెళ్ళబుచుతున్నారని తెలిపారు. రాష్ట్ర ఎం.పీలు పార్లమెంట్‌లో గళం విప్పాలి నదుల అనుసంధానం పై నిలదీయాలి, నీటిని మల్లించి స్టోరేజ్ చేయాలి ఆ విదంగా ఎంపీలు గళం విప్పాలి రాష్ట్ర ప్రయోజనల్ని కాపాడాలి అని కోరారు. పక్క రాష్ట్రాలు నీటిని భద్ర పరచటంలో చాలా చొరవ చూపిస్తున్నారన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి నీటి నిల్వకోసం ప్రాజెక్ట్ లు నిర్మించాలి అని డిమాండ్ చేస్తున్నామన్నారు. అక్టోబర్ మూడున జరిగే రిలే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని, టీటీడీ లడ్డు వివాదం పై సీబీఐ ఎంక్వయిరీ చేసి సత్వర న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని తెలిపారు.

# సేవాభావంతో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు అభినందనీయులు

## పార్లమెంటు సభ్యులు బాలశౌరి





**పామర్రు సెప్టెంబర్ 23 మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల సంరక్షణ, వారి భౌతిక అభివృద్ధికి కృషి చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు అభినందనీయులని మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి పేర్కొన్నారు. పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా సోమవారం పామర్రు మండలంలోని పెదమద్దాలి గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పుట్టబోయే బిడ్డలకు, చిన్నారులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా అందిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న విషయం మర్చిపోలేనిదన్నారు. చిన్నతనం నుండి వాళ్లకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారిని దృఢమైన వ్యక్తులుగా, సమాజానికి ఉన్నతమైన సేవాతత్పరత కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు మీరు పడిన ఇబ్బందులను స్వయంగా గమనించానని, మీకు ఇచ్చిన హామీలను త్వరలోనే తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. పామర్రు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల పామర్రు, తోట్లవల్లూరు, పమిడిముక్కల, పెదపారుపూడి మండలాల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కుమార్ రాజా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు ఏర్పాటుచేసిన పౌష్టికాహార ప్రదర్శనను తిలకించారు. చివరగా గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారిణి వి. భానుశ్రీ, గ్రామ సర్పంచ్ డి. శాంతకుమారి, ఎంపిటిసి సభ్యురాలు కాకుళ్ళ రాజ్యలక్ష్మి లతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్,ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## తిరుమల ప్రసాదంలో

# కల్తీ నెయ్యి వినియోగం దురదృష్టకరం

### జనసేన యువనాయకులు మండలి వెంకట్రామ్



**కోడూరు, మేజర్ న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం దురదృష్టకరమని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. జనసేన పార్టీ పిలుపు మేరకు సోమవారం కోడూరులోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో వెంకట్రామ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న వేంకటేశ్వర స్వామి భక్తులు ఎంతో భక్తితో దర్శించుకునే తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులు ఎంతో విశ్వాసంతో స్వీకరించే లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేస్తూ గత వైసీపీ ప్రభుత్వంలో కమీషన్ల కోసం జంతువుల కొవ్వు, పామాయిల్ కలిపిన నెయ్యిని అతి తక్కువ రేటుకు కొనుగోలు చేసి వినియోగించటం అత్యంత దురదృష్టకరమన్నారు. వైసీపీ పాలనలో జరిగిన అపచారాన్ని మన్నించమని వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జనసేన పార్టీ పిలుపు మేరకు ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం తిరుమల ప్రతిష్ట తగ్గించేలా నిర్ణయాలు తీసుకుంటే, తమ ప్రభుత్వం తిరుమల ఖ్యాతి, ప్రతిష్ట మరింత పెరిగేలా శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ కోడూరు మండల అధ్యక్షులు మర్రే గంగయ్య, పార్టీ మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర నాయకులు లంకె యుగంధర్, జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, జనసేన పార్టీ కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, సాలెంపాలెం ఎంపీటీసీ లంకె భాస్కరరావు, కూటమి నాయకులు కొల్లి వెంకటేశ్వరరావు, పూతబోయిన కరుణకుమార్, పూతబోయిన సీతారత్న సాయిబాబు, జరుగు ఆదినారాయణ, కాగిత రామారావు, కొల్లి వెంకటేశ్వరరావు, జరుగు పోతురాజు, కోట సురేంద్ర, కోట సుబ్బారావు, పూషడపు భాను, జరుగు లక్ష్మణ, చందు రామారావు, బాదర్ల లోలాక్షు నాయుడు పాల్గొన్నారు.

## మొవ్వ సబ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు బదిలీ



**మొవ్వ (సెప్టెంబర్ 23) మేజర్ న్యూస్ :** మొవ్వ సబ్ రిజిస్ట్రార్ పనిచేస్తున్న ఎల్.వెంకటేశ్వర్లు పెదన సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీల్లో భాగంగా ఈనెల 22వ తేదీన నిర్వహించిన బదిలీల కౌన్సిలింగ్ లో పెదన సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ అయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు 2022 జూన్ నెలలో జరిగిన సాధారణ బదిలీలలో మొవ్వ సబ్ రిజిస్ట్రార్ గా బదిలీ అయ్యారు. మొవ్వ సబ్ రిజిస్ట్రార్ గా రెండు సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న వెంకటేశ్వర్లు వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసి అమ్మకం, కొనుగోలుదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉత్తమ సేవలందించి వివాద రహితులుగా పేరుగాంచారు. మొవ్వ సబ్ రిజిస్ట్రార్‌గా విజయవాడ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్లో ఆడిట్ విభాగంలో పనిచేస్తున్న అంబటి సత్యనారాయణ మొవ్వకు బదిలీపై రానున్నారని సబ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు తెలిపారు.

విలేకరులు కావలెను
సూర్య దినపత్రిక నందు
కంచికచర్ల, చందర్లపాడు,
ఇబ్రహీంపట్నం, వీరులపాడు మండలాల్లో
పని చేయుటకు విలేకరులు కావలెను.
ఇట్లు ఎన్.వెంకటట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999